ప్రహరీ నిర్మాణానికి యువత అభ్యంతరం

తాంసి, మే 12: ఆదిలాబాద్ జిల్లా తాంసిలోని జడ్పీ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేజీబీవీ పరిసరాల్లో నిర్మించనున్న ప్రహరీపై గ్రామ యువత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. సోమవారం జరిగిన సర్వే పనుల సందర్భంగా జిల్లా పంచాయతీ రాజ్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివరాం రాథోడ్, జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీకాంత్ కలిసి నిర్మాణానికి అనుకున్న స్థలాన్ని పరిశీలించారు. ఈ క్రమంలో గ్రామ యువత అక్కడికి చేరుకొని నిర్మాణ పనులను నిలిపి వేయాలని కోరుతూ అడ్డుకున్నారు. క్రీడా ప్రాంగణంలో విద్యాసంస్థల కోసం ప్రహరీ నిర్మించడం అన్యాయమని యువత అభిప్రాయపడ్డారు. ఇది గ్రామ యువతకు ఆటల కోసం ఉపయోగించే స్థలాన్ని కోల్పోయేలా చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఎంపీడీవో, తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు, క్రీడా ప్రాంగణంలో చేపట్టే నిర్మాణాలను వెంటనే ఆపాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ యువకులు రాము, అశోక్, రవికాంత్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న లోలం శ్యాంసుందర్

లోకేశ్వరం, మే 12 : నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలంలోని జోహర్‌పూర్ గ్రామానికి చెందిన మ్యాదరి సాయన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు లోలం శ్యాంసుందర్ పరామర్శించారు. ఆయన వెంట జోహర్‌పూర్ మాజీ సర్పంచ్ దిగంబర్, సోషల్ మీడియా కన్వీనర్ బండి ప్రశాంత్, శేఖర్, పోతన్న, నాయకులు ఉన్నారు.

కుభీర్, మే 12: నిర్మల్ జిల్లా కుభీర్‌కు చెందిన పోగుల గంగాధర్, కమల్‌దాస్, మండలంలోని బెల్గాంతండా-2కు చెందిన ఏంసింగ్, హల్దా గ్రామానికి చెందిన మారేరావ్ భీంరావ్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్ పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు ఎన్నీల అనిల్, ఉపాధ్యక్షుడు కందుర్ దత్తు, మాజీ ఎంపీటీసీ దేవీదాస్, గోరేకర్ కాశీనాథ్, పోగుల పోతన్న, పురంశెట్టి రవి, దేవారెడ్డి, బెల్గాం మాజీ సర్పంచ్ శంకర్, దిగంబర్, అశోక్, రాహుల్, మహేశ్ ఉన్నారు.

గ్రామ పెద్దపై కేసు

ఉట్నూర్, మే 12: ఉట్నూర్ మండలంలోని ఎక్స్‌రోడ్, హనుమాన్‌నగర్‌కు చెందిన గ్రామపెద్ద, అడ్వకేట్ బాణావత్ జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఉట్నూర్ ఏఎస్సీ కాజల్‌సింగ్ తెలిపారు. అదే గ్రామానికి చెందిన యశోధ ఇంట్లో ఫంక్షన్‌కు గ్రామస్తులు రాకుండా అడ్డుతగిలి తమ మానసిక క్షోభకు గురి చేసినట్లు ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

మతిస్థిమితం లేక వృద్ధురాలి ఆత్మహత్య

నర్సాపూర్(జీ), మే 12: నిర్మల్ జిల్లా నర్సాపూర్ (జీ)కి చెందిన సట్ల భోజవ్వ(75) కొన్ని నెలల నుంచి మతిస్థిమితం సరిగా లేదు. అదే క్రమంలో ఆదివారం మధ్యాహ్నం సమయంలో మతిస్థిమితం బాగా లేక తన పెద్ద కొడుకు శివయ్యతో గొడవ పడింది. శివయ్య తన తల్లిని మందలించాడు. సోమవారం ఉదయం నిద్ర లేచేసరికి భోజవ్వ తన ఇంట్లో కనిపించకపోయే సరికి తన కుటుంబ సభ్యులు చుట్టు పక్కల వెతకగా నర్సాపూర్ (జీ) గ్రామ శివారులోని శ్మశాన వాటికలో గల చెట్టుకు భోజవ్వ ఉరేసుకుంది. చిన్న కొడుకు సట్ల పీరాజీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ జలాలుద్దీన్ అన్వర్ తెలిపారు.

మొక్కలు ఎండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

దిలావర్‌పూర్, మే 12: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌తో పాటు మండలంలోని కంజర్, బన్సపల్లి సముందర్‌పల్లి, సాంగ్వీ, గుండంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన నర్సరీలను సోమవారం ఎంపీడీవో అరుణరాణి పరిశీలించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గ్రామాల్లో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందించాలని అన్నారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శులు చంద్రశేఖర్, స్వాతి, శ్రావణ్ ఉన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్, ఏప్రిల్ 12: నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని కౌట్ల(బీ) గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్‌హాది ప్రారంభించారు. కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం మాధురి, సీసీ విష్ణోష్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

'భూ భారతి'తో సమస్యలు పరిష్కారం

కుంటాల, మే, 12 : భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు దోహదపడతాయని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. నిర్మల్ జిల్లా కుంటాల మండలంలోని అంబుగాం గ్రామంలో సోమవారం భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. . ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, వారి భూ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సదస్సులో భైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, తహసీల్దార్ కమల్ సింగ్, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

రైతుల వివరాలు నమోదు చేసుకోవాలి

ఖానాపూర్, మే 12 : రైతు పథకాల ప్రయోజనాలు లబ్దిపొందడానికి తమ వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని ఖానాపూర్ ఏవో జగదీశ్వర్ అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఖానాపూర్, తిమ్మాపూర్, గాంధీనగర్, శ్రీరాంనగర్, ఎక్బాల్‌పూర్ గ్రామాల రైతుల వివరాలు ఏఈవోలు ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు రైతు గుర్తింపు కార్డు పోస్ట్ ద్వారా వస్తుందని ఏవో వివరించారు. ఇక్కడ ఏఈవోలు రాకేశ్, రజిత, చందన, రైతులు ఉన్నారు.

సర్వేయర్ల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

తాంసి, మే 12: సర్వేయర్ల నియామాకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17 వరకు దరఖాస్తులకు చివరి గడువు ఉందని, అర్హులైన వారు మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. లైసెన్స్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు శిక్షణ ఫీజు నిమిత్తం ఓసీలు రూ.10 వేలు, బీసీలు రూ.5 వేలు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ.2500 చొప్పున చెల్లించాలని పేర్కొన్నారు.

రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలి

ఉట్నూర్ రూరల్, మే 12 : రైతులు ఆధునిక పద్ధతులు పాటించాలని వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ మండలం శ్యాంపూర్ గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ సహకారంతో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ సురేశ్, కిరణ్ రెడ్డి, మౌనిక, ఏవో రమేశ్, ఉద్యానవన శాఖ అధికారి క్రాంతి కుమార్, పశువైద్యాధికారి విజయ్‌కుమార్, ఎన్‌జీవో ప్రతినిధి సత్యనారాయణ ఏఈవో జయశ్రీ , రైతులు పాల్గొన్నారు.

గంజాయి కేసులో ఆరుగురిపై కేసు

ఎదులాపురం, మే 12: గంజాయి కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు మావల ఎస్ఐ విష్ణువర్ధన్ తెలిపారు. ఆదిలాబాద్‌లోని తాటిగూడకు చెందిన కలిముద్దీన్ అలియాస్ కళ్లు అతని వద్ద 500 గ్రాముల గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు. మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఏరియాలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సంజయ్ నగర్‌కు చెందిన సయ్యద్ ముషరఫ్, బొక్కలగుడ అబ్దుల్ ఫాజిల్, భుక్తాపూర్ మొహమ్మద్ ఇర్షద్, రిక్షాకాలనీ, బొక్కల గూడకు చెందిన ఇద్దర మైనర్లు గంజాయి నిర్ధారణ పరీక్ష చేయగా పాజిటివ్ రాగా వారిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వీరి వద్ద ఒక కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు.

అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

● ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ఎదులాపురం, మే 12 : ప్రజావాణికి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కారమయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఆదిలాబాద్‌లోని కలెక్టర్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. అర్జీలను పరిశీలించిన ఆయన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఆర్డీవో వినోద్ కుమార్, జడ్పీ సీఈవో జితేందర్‌రెడ్డి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ఆదిలాబాద్ కలెక్టరేట్ కార్యాలయంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అర్జీదారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఎండల కాలం దృష్ట్యా ప్రజావాణికి వచ్చే

ఉట్నూర్: మాట్లాడుతున్న ఏవో దామోదర స్వామి

ఎదులాపురం: అర్జీలు స్వీకరిస్తున్న ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా

ప్రజల కోసం మజ్జిగను పంపిణీ చేశామని అధ్యక్షుడు దినేశ్ మటోలియ తెలిపారు.

ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి

నిర్మల్ చైన్‌గేట్, మే 12: ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. నిర్మల్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి స్వీకరించారు. పలు ప్రాంతాల నుంచి టెలీఫోన్ ద్వారా వచ్చిన అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్ కుమార్ జిల్లా వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అర్జీల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, మే 12: గిరిజనులు పెట్టుకున్న అర్జీల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు ఐటీడీఏ ఏవో దామోదర స్వామి అన్నారు. ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని ఐటీడీఏ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీలను పరిశీలిస్తూ ఆయా శాఖలను పంపిస్తూ పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. మండలంలోని ఫకీర్‌గుట్టకు చెందిన కవిత తనకు ఉపాధి కల్పించాలని, లక్షెట్టిపేట గ్రామానికి చెందిన ఆత్రం అంజలి తనకు వైద్య సేవల నిమిత్తం ఆర్థిక సాయం అందించాలని, బేల మండలం పిటగాం గ్రామానికి చెందిన శేషుబాయి తనకు బోర్‌వెల్ మంజూరు చేయించాలని, అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమకు పింఛన్లు, వ్యవసాయ పనిముట్లు, రెవెన్యూ సమస్యలు, ఆర్‌వోఎఫ్ఆర్ పట్టాలు, డబుల్‌బెడ్రూం ఇండ్లు కావాలని, స్వయం ఉపాధి పథకాలు అందించాలని అర్జీలు పెట్టుకున్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్యామల, జేడీఎం నాగభూషణం, అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు అన్యాయం

మాట్లాడుతున్న మైనార్టీ నాయకులు

భైంసా, మే 12 : సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు అన్యాయం జరుగుతున్నదని బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు రసుల్ వాసే అన్నారు. సోమవారం నిర్మల్ జిల్లా భైంసాలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహమూద్ అలీకి ఎమ్మెల్సీ, మంత్రి పదవి ఇచ్చారని కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో మైనార్టీ శాఖ మంత్రి లేడన్నారు. అంతేగాకుండా రంజాన్ మాసంలో కేసీఆర్ కిట్టు, తోఫా మైనార్టీలకు అందేవని, కాని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎలాంటి కిట్‌లు ఇవ్వలేదన్నారు. ముథోల్ నియోజకవర్గంలో ఇమామ్, మౌజాన్‌లు 10 వరకు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని త్వరలో భర్తీ చేయాలని సూచించారు. సమావేశంలో నాయకులు అజీజ్ ఖురేషి, అతీఫ్, అబుజర్, ఇర్ఫాన్, అసీన్‌ఖాన్ పాల్గొన్నారు

డిగ్రీ కళాశాలలో బీఎఫ్ఎస్ఐ కొత్త కోర్స్

ఉట్నూర్, మే 12: ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం నుంచి బీఎఫ్ఎస్ఐ(బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్స్‌రెన్స్) కోర్స్ ప్రవేశపెట్టామని ప్రిన్సిపాల్ ప్రతాప్‌సింగ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీకాం విభాగంలో బీకాం కంప్యూటర్ ఆప్లికేషన్‌తో పాటు బీఎఫ్ఎస్ఐ వచ్చాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు

బోథ్, మే 12 : ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీ స్వామి రామానంద తీర్థ గ్రామీణ శిక్షణ సంస్థ సహకారంతో షిర్డీ సాయి సేవా సొసైటీ సౌజన్యంతో మహిళలకు ఉచిత కుట్టు మిషన్, మగ్గం వర్క్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు సొసైటీ చైర్మన్ మాసం అనిల్ కుమార్ తెలిపారు. శిక్షణ మూడు నెలలు ఉంటుందని పేర్కొన్నారు. వివరాలకు 7013580205,9533650208 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఐకేపీ ఏపీఎం మాధవ్, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇంటర్ ప్రవేశాలకు కౌన్సెలింగ్

ఉట్నూర్, మే 12: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజన గురుకుల కళాశాలలో 2025-26 సంవత్సరానికి గాను ఇంటర్ ప్రథమ సంవత్సరం ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, హెఈసీ(జనరల్ కోర్స్), సీఎస్, ఏటీ, సీజీటీ(ఒకేషనల్ కోర్స్)ల ప్రవేశాలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఈ నెల 15న స్థానిక బాలుర గిరిజన కళాలలో బాలురకు, ఈ నెల 16న కుమ్రంభీం ప్రాంగణంలోని బాలికల కళాశాలలో బాలికలకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

స్క్రాప్ దుకాణంలో అగ్ని ప్రమాదం

ఖానాపూర్, మే 12 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన స్క్రాప్ దుకాణంలో సోమవారం షార్ట్ సర్క్యూట్‌తో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దుకాణంలో మంటలు ఎగిసిపడటంతో బాధితుడు గుగ్లిళ్ల శంకర్ అగ్నిమాపక కార్యాలయానికి సమాచారం ఇచ్చాడు. సిబ్బంది అక్కడికి చేరుకొని రెండు గంటలు ప్రయత్నించి మంటలు ఆదుపులోకి తీసుకువచ్చారు. ఇందులో పేపర్, కాటన్ అగ్నికి ఆహుతైంది. ఎటువంటి ప్రాణ నష్టం జరుగలేదు. అగ్ని ప్రమాదంలో రూ. 2 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని అగ్నిమాపక సిబ్బంది అంచనా వేశారు. ఇక్కడ అగ్నిమాపకశాఖ అధికారి ఎఫ్ఎస్‌వో జావేద్ అలీ, సిబ్బంది ఖదీర్,హుస్సేన్, వెంకటేశ్, శ్రీకాంత్, సాయి ఉన్నారు.

మైక్రో ఫైనాన్స్‌ల వేధింపులు అరికట్టండి

నిర్మల్ అర్బన్, మే 12: మైక్రో ఫైనాన్స్‌ల వేధింపులు అరికట్టి తమను వారి నుంచి రక్షించాలని కోరుతూ సోమవారం నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్‌కు శాంతినగర్ కాలనీ వాసులు విన్నవించారు. ఇక్కడ కాలనీ వాసులు తిరుపతి తదితరులు ఉన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

నిర్మల్ చైన్‌గేట్, మే 12: రాష్ట్ర ప్రభుత్వం పేదలకు మంజూరు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో తమకు తీరని అన్యాయం జరిగిందని నిర్మల్‌లోని వైఎస్సార్ కాలనీకి చెందిన ఆదివాసులు సోమవారం కలెక్టర్ కార్యాలయానికి వచ్చి వినతిపత్రం సమర్పించారు. తము 20 ఏండ్లుగా పూరి గుడిసెలలో నివసిస్తున్నామని తాగునీరు, విద్యుత్ సౌకర్యం లేదన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇండ్లు తమకు కేటాయించాలని కోరారు.

హుండీ చోరీ

బాసర, మే 12 : బాసరలోని శ్రీ కేదరేశ్వర అన్నపూర్ణ ట్రస్ట్ వ్యవస్థాపకుడు మంగి రాములు మహారాజ్ ఆశ్రమంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఆశ్రమంలో అందరూ నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు సీసీ కెమెరాల వైర్లను కట్ చేసి హుండీని ఎత్తుకెళ్లారు. దీంతో పోలీసులకు నిర్వాహకులు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పరిశీలించారు. ఆశ్రమ నిర్వాహకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

జిల్లా అధికారుల సంఘం కమిటీ ఎన్నిక

ఎదులాపురం, మే 12: జిల్లా అధికారుల సంఘం మేనేజింగ్ కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కలెక్టర్ రాజర్షి షాకు పుష్పగుచ్ఛం అందజేసి చేసి సన్మానించారు. అసోసియేట్ ప్రెసిడెంట్‌గా జీ జితేందర్ రెడ్డి (జెడ్పీ సీఈవో), అధ్యక్షుడిగా ఎం మనోహర్ (ఈడీఎస్సీ కార్పొరేషన్), ఉపాధ్యక్షుడిగా కే మిల్కా (జిల్లా సంక్షేమ అధికారి), ప్రధాన కార్యదర్శిగా ఆర్ రవీందర్ రాథోడ్(డీఆర్డీవో), కోశాధికారిగా భగత్ సునీతాకుమారి (డీఎస్సీ డీవో), ఆర్గనైజింగ్ సెక్రటరీ సీవీఎన్ రాజు (మున్సిపల్ కమిషనర్), జాయింట్ సెక్రటరీ డాక్టర్ రాథోడ్ జైసింగ్ (రిమ్స్ డైరెక్టర్), ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా సుధాకర్ (డీహెచ్ఎస్‌వో), బీ.మోహన్ (డిస్టిక్ కోఆపరేటివ్ ఆఫీసర్), తిరుమల (డీపీఆర్‌వో) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

కేసీఆర్ హయాంలోనే గొల్ల, కుర్మల అభ్యున్నతి



కుభీర్: పల్సీలో డాక్టర్ కిరణ్ కొమ్రెవార్‌ను గొంగడి, కర్రతో సత్కరిస్తున్న కుర్మ కులస్తులు

కుభీర్, మే 11: వెనుకబడిన కులాలను గుర్తించి వారి ఆర్థికాభివృద్ధికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని కృషి చేశారని బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రెవార్ గుర్తు చేశారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలంలోని పల్సి గ్రామంలో కుర్మకులస్తుల అధ్వర్యంలో మూడు రోజులుగా కొనసాగుతున్న బీరప్ప వేడుకల్లో సోమవారం ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయనకు పూలమాలలు వేసి గొంగళితో సత్కరించి వెదురు కర్రను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొల్ల కురుమల అభ్యున్నతికి గొర్రెల పంపిణీ పథకం ద్వారా కేసీఆర్ అందించిన చేయూతను ఎప్పటికి మరిచి పోలేరని అన్నారు. మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, కేసీఆరే సీఎం అవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు అనిల్, నాయకులు డాక్టర్ కే రాజన్న, సిపాటి సాయినాథ్, ముజిగేకర్ శ్రీనివాస్, టేకుల దత్తాత్రి, నిమ్మ లక్ష్మణ్, డోలేవార్ పోతన్న, కామాజీ, కైపల్ రాములు, సింధే భోజరాం, కులస్తులు పాల్గొన్నారు.

పట్టణ సీఐకి సన్మానం

భైంసా, మే 12 : నిర్మల్ జిల్లా భైంసా పట్టణ సీఐ గోపీనాథ్‌కు ఇటీవల 2025 హీరోస్ అవార్డు రావడంతో సోమవారం బీఆర్ఎస్ ముథోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బుద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించాలి

ఎదులాపురం,మే12: శాంతికి ప్రతీక అయిన బౌద్ధ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించాలని భారతీయ బౌద్ధ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నజాడే ప్రజ్ఞాకుమార్ కోరారు. సోమవారం 2569వ బుద్ధ జయంతిని పురస్కరించుకుని భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ధమ్మ శాంతి ర్యాలీని నిర్వహించారు. ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బుద్ధ వందనం సమర్పించారు. కార్యక్రమంలో కేంద్ర శిక్షకులు కందరే, ఆర్యసంఘ మిత్ర, శాలిత్తేవ్, దయానంద్, బేబితాయి, అమ్రాపాల, లలితాబాయి, సమాదన్, అనిల్, వినోద్, రాందాస్ పాల్గొన్నారు.

బోథ్, మే 12: సొనాలలో బుద్ధ పౌర్ణమి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బౌద్ధ సంఘం మండలాధ్యక్షుడు అమృత్‌రావ్ పాటిల్, ప్రధాన కార్యదర్శి మునేశ్వర్ సోమన్న, మహార్ సంఘం అధ్యక్షుడు భీమ్‌రావ్ పాటిల్, అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి శేఖర్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, మే 12: మండల కేంద్రంలోని మిలిందనగర్, ప్రభుద్ధనగర్, బుద్ధనగర్, భీంనగర్, సత్వాజీగూడలో బుద్ధుడు, అంబేద్కర్ చిత్రపటాలకు బౌద్ధ ఉపాసకులు, బహుజనులు, ఆయా పార్టీల మండల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండలాధ్యక్ష కార్యదర్శులు మనోహర్, కామ్‌రాజ్ వాగ్మారే, రాజ్‌వర్ధన్, లక్ష్మణ్, గౌత్తమ్ సోమోరే, కాంబ్లే ఉత్తమ్, గోపీనాథ్, మహామాయా ఉపాసిక సంఘం అధ్యక్షురాలు మాయాబాయి, కమిటీ సభ్యులు, బౌద్ధ ఉపాసకులు ఉపాసికులు పాల్గొన్నారు.

నార్నూర్, మే 12 : నార్నూర్, గాదిగూడ, లోకారి(కే), ఖడ్కి, నడ్డంగూడ, మేడిగూడ, బుద్ధగూడ, మలంగి, కొత్తపల్లి(హెచ్), దమ్మనగర్, తాడిహత్నూర్, బొప్పాపూర్, మేడిగూడ, సుంగపూర్ దళిత వాడల్లో బుద్ధ విహార్‌లో దళితులు బుద్ధ పౌర్ణమిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యవేత్త బాలాజీకాంబ్లే, మాజీ సర్పంచ్ బానోత్ గజానంద్‌నాయక్, మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, కులపెద్దలు పాల్గొన్నారు.

గాలివాన బీభత్సం

తాంసి, మే 12 : ఆదిలాబాద్ జిల్లా తాంసి మండలంలో ఆదివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. వర్షం ధాటికి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ కూలిపోయింది. గిరిగాంలో చెట్టు విరిగి పశువుల పాకపై పడింది. మరోవైపు తాంసి సబ్ మార్కెట్ యార్డులో సరైన వసతులు లేక జొన్న రైతులు అకాల వర్షానికి ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఇబ్బందులు పడ్డారు.

నర్సుల సేవలు వెలకట్టలేనివి

నిర్మల్ చైన్‌గేట్, మే 12 : ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందించడంలో నర్సుల సేవలు వెలకట్టలేనివని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గోపాల్‌సింగ్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ వైద్య కళాశాల దవాఖానలో, ప్రసూతి దవాఖానలో వేడుకలు నిర్వహించారు. కేకు కోసి మిఠాయిలు పంపిణీ చేశారు. ప్రధాన దవాఖానలో నర్సింగ్ ఆఫీసర్లు రక్తదానం చేశారు. కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్లు విజయలక్ష్మి, ధనలక్ష్మి, హెడ్‌నర్సు అపర్ణ, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎదులాపురం, మే 12 : 24 గంటలు పాటు రోగులకు అందుబాటులో ఉండేది నర్సులేనని, కొవిడ్ సమయంలో వారు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేమని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. ఇంటర్నేషనల్ నర్స్ డే కార్యక్రమాన్ని రిమ్స్ ఆడిటోరియంలో సోమవారం బెస్ట్ ఫ్రెండ్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చే